***RELEASED FROM***

***CPI(M) State Office***
H.No. 27-30-9, Akulavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 25 జూన్, 2023.

## దళితులను సాంఘిక బహిష్కరణ చేసిన పెత్తందారులపై చర్యలు తీసుకోవాలి

## శాంతిభద్రతలను పునరుద్ధరించాలి

తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలం తిరుమలాయపాలెంలో దళితులపై పెత్తందారులు చేస్తున్న అరాచకాలను వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. తిరుమలాయపాలెం ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని దళితులపై దాడికి పాల్పడిన పెత్తందారులపై, వారికి కొమ్ము కాస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలి. తొలగించిన ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

తూర్పు గోదావరి జిల్లా తిరుమలాయపాలెంలో ప్రభుత్వ స్థలంలో దళిత యువత అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దీన్ని సహించలేని పెత్తందారులు విగ్రహాన్ని తొలగించడమే కాకుండా దళితులపై దాడులకు తెగబడ్డారు. వారికి తిండి, నీరు, మందులు, కనీస అవసరాలు ఏవీ అందకుండా సాంఘిక బహిష్కరణ చేశారు. చివరికి వారికి వస్తువులు ఏమైనా అమ్మితే జరిమానా విధిస్తామని దుకాణాలకు ఆదేశాలు జారీ చేశారు. నిత్యావసరాలు అందజేయడానికి వెళుతున్న దళిత సంఘాల కమిటీ వాహనాలను పోలీసులు అడ్డుకుని తిప్పి పంపించేస్తున్నారు. చట్టప్రకారం శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులు దళిత యువకులపై దాడి చేయడం గర్హనీయం. పార్టీలకతీతంగా దళిత భరోసా యాత్ర చేస్తుంటే దాన్ని కూడా సహించలేక పోలీసులు అడ్డుకుని విచక్షణారహితంగా అరెస్టులు చేశారు. పోలీసుల అండతో పెత్తందారులు అడ్డుఅదుపూ లేకుండా దళితులను వేధిస్తున్నారు. బహిష్కరణ వార్తలు వస్తున్నా ఎస్సీ కమిషన్ ఇంతవరకు జోక్యం చేసుకోలేదు.

రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం కూడా సహించలేని స్థితిలో ఉండడమంటే రాష్ట్రంలో కులవివక్ష తీవ్రత అర్థమవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని దళితులపై దాడులకు పాల్పడిన వారిపై, సాంఘిక బహిష్కరణ విధించి వేధిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, దళితులకు అండగా నిలబడాలని డిమాండ్ చేస్తున్నాము.

(వి.శ్రీనివాసరావు)
సిపిఐ(యం)

(కె.రామకృష్ణ)
సిపిఐ

(వై.సాంబశివరావు)
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

(జాస్తి కిషోర్‌బాబు)
సిపిఐ(యంఎల్)

(కాటం నాగభూషణం)
యంసిపిఐ(యు)

(యన్.మూర్తి)
సిపిఐ(యంఎల్) లిబరేషన్

(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

(బి.ఎస్. అమర్‌నాథ్)
యస్‌యుసిఐ(సి)

(పి.వి.సుందరరామరాజు)
ఫార్వర్డ్‌బ్లాక్

(జానకి రాములు)
రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ